క్లుప్తంగా

'కిడ్నీ బాధితులకు అండగా ప్రభుత్వం'



కిడ్నీ బాధితుడికి పింఛన్ అందజేస్తున్న వెంకటరావు దొర తదితరులు

వజ్రపుకొత్తూరు: కిడ్నీ బాధితులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని జిల్లా ప్రణాళికా సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు వెంకటరావు దొర అన్నారు. మండలంలోని పెద్దబొడ్డపాడు సచివాలయంలో సర్పంచ్ తమ్మినాన ఢిల్లీరావు ఆధ్వర్యంలో, సీతాపురం గ్రామంలో కిడ్నీవ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేసుకుంటున్న తమ్మినాన రాజారావుకు నూతనంగా మంజూరైన రూ.10 వేలు పింఛన్‌ను గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిడ్నీ రోగుల కోసం ఏకంగా 200 పడకల ఆస్పత్రి, రీసెర్చ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కొండపూరు సర్పంచ్ కొల్లి భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యుడు ఉరిటి కామేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, తమ్మినేని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యకు సాయం



హాసినికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కవిటి: స్థానిక రఘునాథస్వామి ఆలయం వీధికి చెందిన పేద విద్యార్థిని సూరకాసుల హాసిని ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌కు చెందిన చింతామణి అమ్మవారి ట్రస్టు ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. ఈ మేరకు కవిటి మండల కేంద్రంలో హాసినికి ట్రస్టు ద్వారా రూ.10,000 నగదు సాయాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు పి.శేఖర్, బెందాళం రమణమూర్తి, ఎ.మధు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



పనులు పరిశీలిస్తున్న ఎంఈవో అప్పారావు

ఇచ్ఛాపురం రూరల్: మనబడి నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా లొద్దపుట్టి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎంఈవో కురమాన అప్పారావు సూచించారు. పాఠశాలలో పనులను గురువారం ఆయన పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులు సమకూర్చడంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. పనులను పేరెంట్స్ కమిటీ, హెచ్‌ఎంలు నిత్యం పర్యవేక్షిస్తుండాలని సూచించారు.

పోర్టు ప్రాంతంలో సీపీఎం నాయకుల పర్యటన



సీపీఎం నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

సంతబొమ్మాళి: మండలంలోని మూలపేట పోర్టు ప్రాంతంలో సీపీఎం జిల్లా నాయకులు గురువారం పర్యటించారు. రైతుల పంట పొలాలను పరిశీలించి వారితో మాట్లాడారు. పోర్టు పనులను అడ్డుకోవడానికి వెళ్లిన సీపీఎం నాయకులను పోలీసులు అరెస్టు చేసి నౌపడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టైనవారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు, సీపీఎం నాయకులు బి.కృష్ణమూర్తి, జి.సింహాచలం తదితరులు ఉన్నారు.

5న గణిత ద్వాదశ అవధానం

కాశీబుగ్గ: స్థానిక కరజాడ హైస్కూల్‌లో ఈనెల 5వ తేదీన గణిత ద్వాదశ అవధాన కార్యక్రమాన్ని మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని మద్దు తిరుపతిరావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

కైవల్య రథం వితరణ

కాశీబుగ్గ: పలాస జాతీయ రహదారికి ఆనుకుని ఉన్నటువంటి లలితా అనాథాశ్రమంలో ఒక అనాథ మరణించడంతో అక్కడి మహిళలు భుజాన మోసుకొని వెళ్లి దహన సంస్కారాలు చేసిన విషయం తెలిసిందే. అటువంటి పరిస్థితి చూసి చలించిపోయిన మందస వైశ్యసంఘ అధ్యక్షుడు ఇప్పిలి వెంకటేశ్వరరావు, వడ్డి చంద్రశేఖర్, కిల్లంశెట్టి నరేష్, మద్ది రమేష్, వూన రమేష్, దేవరశెట్టి కామేశ్వరరావుతో పాటుగా మందస వాసవి కన్యకాపరమేశ్వరి సంఘ సభ్యులు విలువైన కైవల్య రథం వితరణగా గురువారం అందించారు.

సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం



బూరగాంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కంచిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం వచ్చిందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని బూరగాం గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని గురువారం ప్రారంభించారు. అదే గ్రామంలోని దేవాంగుల వీధిలో మండల పరిషత్ నిధులు రూ.2.40 లక్షలతో, దండాసి వీధిలో రూ.1.50 లక్షల జెడ్పీ నిధులతో నిర్మించిన మినీ రక్షిత మంచినీటి పథకాలను ప్రారంభించారు. గ్రామానికి చెందిన 8వ వార్డు మెంబర్‌తోపాటు, పలు కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, ఏఎంసీ అధ్యక్షుడు బతకల మోహనరావు, మాజీ ఏఎంసీ అధ్యక్షురాలు మాస్టీల మంజు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, ఎంపీటీసీ సభ్యురాలు మద్దు డిల్లెమ్మ, సర్పంచ్ బొడ్డు రాజేశ్వరి, నాయకులు మద్దు వెంకటరావు, మద్దు అభి పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'కు అపూర్వ స్పందన

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించిందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ.. జూలై ఒకటి నుంచి 31వ తేదీ వరకు నెల రోజుల పాటు జగనన్న సురక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో మున్సిపాలిటీతో పాటు నాలుగు మండలాల పరిధిలో 91,576 కుటుంబాల్లోని 49,949 మందికి ధ్రువపత్రాలు అందజేయడం, ఇతర సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఆమెతో పాటు ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, గుమ్మడి రామదాసు, లడ్డుకేశవపాత్రో, కొల్లి ఈశ్వరరావు, పలికల జయరాం తదితరులు ఉన్నారు.

'శాశ్వత భూహక్కు'తో ప్రయోజనం

ప్రభుత్వం అమలు చేస్తున్న 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష' పథకంతో ఎంతో మేలు జరుగుతుందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని కొల్లూరు సచివాలయం పరిధి గుండాం గ్రామంలో 39 మంది లబ్ధిదారులకు ఇళ్ల హక్కు పత్రాలను గురువారం అందజేశారు. అనంతరం గ్రామంలో విశ్రాంతి భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, స్థానిక నేతలు పైల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు ఇప్పుడు గుర్తుకొచ్చాయా?

- నాలుగున్నరేళ్ల పాటు ఏం చేశారు
- టీడీపీ అధికారంలోకి వస్తుందని పగటి కలలు కంటున్నారు
- అచ్చెన్నపై టెక్కలి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి మండిపాటు



మాట్లాడుతున్న దువ్వాడ వాణి

టెక్కలి: గడచిన నాలుగున్నరేళ్ల పాటు నియోజకవర్గంపై కన్నెత్తి చూడని అచ్చెన్నాయుడు.. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజా సమస్యలు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా అని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి ప్రశ్నించారు. గురువారం టెక్కలిలో ఆమె విలేకరులతో మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వస్తుందని అచ్చెన్నాయుడు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. అచ్చెన్నాయుడి రాజకీయ జీవితంలో ఆయన కుటుంబం అభివృద్ధి చెందింది తప్పా ప్రజలకు ఎటువంటి మేలు చేయలేదని దుయ్యబట్టారు. వైఎస్సార్‌సీపీ పాలనలో నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరిగిందో ప్రజల ముంగిటకు వెళ్తే తెలుస్తుందని చెప్పారు. గత టీడీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలు చేసిన అవినీతి అక్రమాల చిట్టా తమ వద్ద ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఎక్కడైనా అవినీతి జరిగినట్లు నిరూపించగలరా అని ఆమె ప్రశ్నించారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే లేని పోని కుట్ర పూరిత రాజకీయాలతో ఓట్ల కోసం తాపత్రయ పడే కుటిల బుద్ధి అచ్చెన్నాయుడిదని విమర్శించారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతుండడంతో ప్రతిపక్ష పాత్ర పోషించలేక వైఫల్యం చెందుతున్నారని దుయ్యబట్టారు. జిల్లా అభివృద్ధికి తార్కాణంగా నిలుస్తున్న మూలపేట పోర్టు పట్ల మాట్లాడే కనీస అర్హత అచ్చెన్నకు లేదన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మరింత చేరువయ్యామని వాణి పేర్కొన్నారు. 78 వేల పైచిలుకు ఇళ్లను సర్వే చేసి పథకాల లబ్ధిని వివరించామని, 36 వేలకు పైగా ధ్రువపత్రాలు అందజేశామని వివరించారు. రానున్న ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈమెతో పాటు ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం ఉన్నారు.

'ఆక్రమణలపై చర్యలు తీసుకోండి'



తహసీల్దార్ పాపారావుకు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మందస: మండలంలోని ఉద్దాన ప్రాంతమైన లోహరిబంద జంక్షన్‌లో పలు గ్రామాలకు గల రహదారిని ఆక్రమించడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారని ఎంపీటీసీ కొరికాన సుమలత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.దువ్వయ్య, వల్లభరావు, అందాల రామయ్య, గోపాలరావు, బడ్డి వీరాస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కలెక్టర్, పలాస ఆర్డీవో, మందస తహసీల్దార్ బడే పాపారావు, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావులకు గురువారం ఫిర్యాదు చేశారు. లోహరిబంద నుంచి కొత్తూరు, మర్రిపాడు తదితర గ్రామాల వరకు ఎన్నో సంవత్సరాలుగా రహదారి ఉందన్నారు. ఇటీవల బీటీ రోడ్డు కూడా మంజూరయ్యిందని, ఈ తరుణంలో రహదారిపై ఉన్న చెట్లు నరికి, రోడ్డు ఆక్రమించడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారన్నారు. వాల్టా చట్టాన్ని అతిక్రమించి చేస్తున్న అక్రమాలను అరికట్టి, రహదారి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా తక్షణమే స్పందించిన ఆర్డీవో సంఘటన స్థలానికి వెళ్లి నివేదిక అందజేయాలని తహసీల్దార్ బడే పాపారావు, ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు, ఏఎస్ఐలకు సమాచారం అందివ్వడంతో, వారంతా అక్కడికి వెళ్లి దర్యాప్తు చేస్తున్నారు.

'వేతనదారులకు గరిష్ట ప్రయోజనం కల్పించాలి'



మాట్లాడుతున్న ఎంపీడీవో సూర్యనారాయణ

కవిటి: మండలంలోని వివిధ పంచాయతీల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ వేనతదారులకు గరిష్ట ప్రయోజనాన్ని కల్పించేలా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాలని ఎంపీడీవో పి.సూర్యనారాయణ సూచించారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో గృహ నిర్మాణ, ఉపాధి హామీ శాఖల అధికారులతో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సూచనలు చేశారు. ప్రధానంగా మండలంలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీలు, ఇతర గృహ నిర్మాణాల్లో ఆమోదం పొందిన అన్ని ఇళ్లకు, 90 రోజుల పనిదినాల కల్పన విషయంలో క్షేత్ర సహాయకులు చిత్తశుద్ధితో లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. 4వ తేదీన జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిర్వహించే నియోజకవర్గ సమీక్ష సమావేశానికి ఉపాధి పథకంలో పూర్తిస్థాయి నివేదికలను సిద్ధం చేసి తీసుకురావాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.ప్రకాష్, పీఏసీఎస్ చైర్మన్ దేవరాజ్‌సాహూ, ఏఎంసీ వైస్ చైర్మన్ వై.నీలయ్య, పాండవ శేఖర్, పి.నీలాచలం తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- సోంపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న పిరియా విజయ తదితరులు

సోంపేట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేట సచివాలయం–1 పరిధిలో వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గత నాలుగు సంవత్సరాల్లో అమలు చేయడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చేయడానికి గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా సచివాలయానికి రూ.20 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతోందని తెలియజేశారు. అనునిత్యం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉప సర్పంచ్ ఎం.వెంకటరమణ, ఎంపీటీసీ పాడుగు కామేష్, పార్టీ నాయకులు శిలగాన భాస్కరరావు, ఉగ్రపల్లి తిరుపతిరావు, నెహ్రూ, బీన ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: మండలంలోని పలాసపురం గ్రామం మీదుగా బారువ–కంచిలి రహదారి సమస్యను పరిష్కరిస్తామని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా వదిలి వేసిన రోడ్డు విషయమై సర్పంచ్ తడక జోగారావు తెలియజేయడంతో రహదారిని పరిశీలించారు. వారితో పాటు మాజీ సర్పంచ్ పిరియా అప్పలస్వామి తదితరులు ఉన్నారు.

10న దివ్యాంగుల జాబ్‌మేళా

కోటబొమ్మాళి: ఈనెల 10వ తేదీన టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల్లోని దివ్యాంగులకు పాతపట్నం మండల పరిషత్ కార్యాలయంలో డీఆర్‌డీఏ అధికారుల ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కోటబొమ్మాళి ఇన్‌చార్జి ఎంపీడీవో తులా రాజారావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మేళాకు ఒరిజినల్ ధ్రువపత్రాలు, రేషన్ కార్డు, ఆధార్‌కార్డులతో హాజరవ్వాలని సూచించారు.

సున్నావడ్డీకి 21,881 మంది ఎంపిక

కోటబొమ్మాళి: మండలంలోని 44 గ్రామైక్య సంఘాల్లోని 21,881 మంది డ్వాక్రా మహిళలు సున్నావడ్డీ పథకానికి ఎంపికైనట్లు ఏపీఎం కె.రాము గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వీరికి సున్నావడ్డీ పథకం ద్వారా రూ.2,34,29,808లను ప్రభుత్వం ఖాతాల్లో జమ చేయనుందని పేర్కొన్నారు.

వృద్ధురాలికి పింఛన్ అందజేత



జానకమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ రుచిత

కాశీబుగ్గ: పలాస మండలం రెంటికోట పంచాయతీ పరిధిలో మారుమూల ప్రాంతమైన కంట్రగడ గ్రామానికి చెందిన వృద్ధురాలు జానకమ్మకు కంటిచూపు మందగించడంతో ఇంటికే పరిమితమయ్యారు. ఆమెకు వలంటీర్ రుచిత ఇంటికి వెళ్లి గురువారం పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె బాగోగులు తెలుసుకున్నారు.

'ఆదాయ వనరులు సృష్టించుకోవాలి'



చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో రమణ

సోంపేట: చెత్తతో సంపద తయారీ కేంద్రాలను వినియోగించుకుని పంచాయతీలు ఆదాయ వనరులు సృష్టించుకోవాలని టెక్కలి డీఎల్‌పీవో ఐ.వి.రమణ సూచించారు. మండలంలోని పాలవలస పంచాయతీలో చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. వర్మీ కంపోస్టును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అవసరమైన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు విక్రయించాలన్నారు. ఆయనతో పాటు ఈవోపీఆర్డీ టి.వాసుదేవ్, పంచాయతీ కార్యదర్శి ఎస్.శైలజ తదితరులు ఉన్నారు.

'శాంతియుత వాతావరణం నెలకొల్పాలి'



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సోంపేట: మణిపూర్ రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని పలు సంఘాల నాయకులు కోరారు. జైభీమ్ సేన, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పలు సంఘాల ప్రతినిధులు డాక్టర్ నగిరి మోహనరావు, లండ బాబురావు, హేమచంద్రరావు, గార రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వింటూ..
పరిష్కారం చూపుతూ



బాలాజీనగర్‌లో సంక్షేమ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి

- టెక్కలిలో గడప గడపకూ మన ప్రభుత్వం

టెక్కలి: టెక్కలి గ్రామ సచివాలయం–1 పరిధిలో వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి గురువారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానికుల సమస్యలను వింటూ.. వాటిని పరిష్కరిస్తూ ముందుకు సాగారు. స్థానిక ఆర్టీసీ డిపో ఎదురుగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా పలు వీధుల్లో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. అవసరమైన వీధుల్లో రోడ్లు, మురుగు కాలువలు, మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆమెతో పాటు ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, నాయకులు వై.అనంతయ్య, డి.శ్రీను, డి.పోలయ్య, సర్పంచ్‌లు జి.మోహన్‌రెడ్డి, కె.కామేశ్వరరావు, బి.రాకేష్, ఎస్.అప్పలస్వామి, నాయకులు జి.అప్పలరెడ్డి, టి.లోకేశ్వరరావు, ఎ.రాహుల్, పి.శ్రీనివాస్, ఎం.శివరావ్, బుసకల శ్రీను, సీహెచ్ బాలకృష్ణ, డి.గోపి, చింతాడ జీవన్, జి.రాజేష్, రామపాత్రుని సావిత్రి, వి.ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

పౌష్టికాహారంతోనే గర్భిణులు, తల్లీబిడ్డలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని వక్తలు పేర్కొన్నారు. ఈ మేరకు ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా ప్రభుత్వం నుంచి సరఫరా చేసిన పౌష్టికాహార కిట్లను గురువారం పంపిణీ చేశారు. కిట్లను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.

– సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: లింగాలవలస గ్రామంలో కిట్లు అందజేస్తున్న దృశ్యం



మందస: జిల్లుండ గ్రామంలో...



ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచి గ్రామంలో...



వజ్రపుకొత్తూరు: బెండి పంచాయతీలో...

సంక్షిప్తంగా..

'పనులు ప్రారంభిస్తాం'

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి సూదికొండలో అర్బన్ హెల్త్ సెంటర్ పనులు తిరిగి ప్రారంభిస్తామని మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ తెలియజేశారు. సూదికొండలో వివిధ కారణాలతో కొద్ది రోజులుగా పనులు నిలిచిపోయిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను గురువారం పరిశీలించారు.

ఉద్దానం అభివృద్ధికి చర్యలు

మందస: ఉద్దానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. మండలంలోని దున్నవూరు పంచాయతీ చిన్నదున్నవూరులో ప్రయాణికుల విశ్రాంతి భవనానికి గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తిమ్మల కృష్ణారావు, వైస్ ఎంపీపీ కొర్నాని ఆదినారాయణ, ఎంపీటీసీ తెప్పల ఉమాపతి, మాజీ సర్పంచ్ బొంగు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని లొద్దపుట్టి గ్రామానికి చెందిన కొంతాల వాసు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతని కుటుంబానికి మంజూరైన వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేలను సర్పంచ్ ఆశి సులోచనారెడ్డి చేతులమీదుగా గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఆశి దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ

ఇచ్ఛాపురం: మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్.విశ్వనాథం అన్నారు. పాఠశాల ఆవరణలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పి.చిరంజీవి, కార్యదర్శి పి.దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మపాలు అమృత సమానం

ఇచ్ఛాపురం రూరల్: అమ్మపాలు అమృత సమానమని సర్పంచ్ పిట్ట శశిరేఖ అన్నారు. మండలంలోని మండపల్లి అంగన్‌వాడీ సెక్టారులో తల్లిపాల వారోత్సవాల ప్రత్యేక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ భోగేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు బి.నరసమ్మ, ఎం.జ్యోతి, సునీత, కె.జ్యోతి, పి.జ్యోతిలు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ గురువారం ప్రారంభమైంది. సృష్టి ఐక్యత ఫొటోగ్రఫీ, వీడియో గ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలాస, పరిసర ప్రాంతాలకు చెందిన ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల టోర్నమెంట్ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు సవర లకియా, సంఘ ముఖ్య నాయకులు సంపతిరావు జయరాం, గణేష్, నూకల హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలోని ఆదర్శ పాఠశాల, పురుషోత్తపురంలోని 6వ తరగతి మరియు ఇంటర్మీడియట్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. స్థానిక పాఠశాలలో 5 సీట్లు ఉన్నాయని, అదేవిధంగా ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీలో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 5వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 94942 63036, 73826 69499 నంబర్లను సంప్రదించాలన్నారు.

దువ్వాడ వాణి పరామర్శ

కోటబొమ్మాళి: స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు నేతింటి కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారి కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి గురువారం పరామర్శించారు. అలాగే కొండపేట గ్రామంలో కొర్రాయి గంగయ్య, తులసీరావు కుటుంబాలను సైతం పరామర్శించారు. ఆమెతో పాటు పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వెలమ కార్పొరేషన్ డైరక్టర్ దుంగ శిమ్మన్న, జిల్లా రైతు సమాఖ్య సభ్యుడు కవిటి రామరాజు, సర్పంచ్ నేతింటి అప్పలస్వామి, ఎంపీటీసీ బొడ్డు చెంచులు తదితరులు ఉన్నారు.